క్లుప్తంగా

బీజేపీ మండల అధ్యక్షుడిగా రమావత్ నరీనాయక్



పాలకవీడు : బీజేపీ పాలకవీడు మండల అధ్యక్షుడిగా మండలంలోని శూన్యపహాడ్ గ్రామానికి చెందిన రమావత్ నరీనాయక్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. తన నియామకానికి సహకరించిన పార్టీ అధిష్టానానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పాలకవీడు మండలంలో బీజేపీ అభివృద్ధికి తన వంతు కృషిచేస్తానన్నారు.

ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక



దేవయ్యకు నియామకపత్రం అందజేస్తున్న ఇరుగు ప్రభు

మఠంపల్లి : మండలంలోని వరదాపురంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ నాయకుల సమావేశాన్ని సోమవారం ఆ సంఘం మండల అధ్యక్షుడు ఇరుగు ప్రభు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మల్లారపు దేవయ్య, ఉపాధ్యక్షుడిగా అమరారపు సైదయ్య, ప్రధాన కార్యదర్శిగా అమరారపు సోమయ్య, కార్యదర్శిగా సాగర్, అధికార ప్రతినిధిగా రామకృష్ణతో పాటు పలువురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. సమావేశంలో వీహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి అమరారపు సైదులు, నాయకులు పల్లె వెంకటేశ్వర్లు, బచ్చలకూరి మట్టయ్య, పల్లె దాసు, చార్లెస్, శ్రీను, సుధాకర్, బాబు, నాగరాజు, వెంకన్న, నాగేంద్రబాబు, వెంకటయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల : లయన్స్ క్లబ్ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్ పుట్టినరోజు సందర్భంగా పట్టణంలో పేదలకు క్లబ్ మాజీ గవర్నర్ బాలయ్య సహకారంతో సోమవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ మల్టీ జోనల్ చైర్మన్ చల్లా ప్రభాకర్‌రెడ్డి, కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, షేక్ యూసుఫ్, గుండా సత్యనారాయణ, కందిబండ శ్రీనివాస్, నీలా శ్రీను, భోనగిరి అంజయ్య, రాచకొండ శ్రీనివాస్, పూరణచంద్రారెడ్డి, చిలకరాజు శ్రీను, లక్ష్మారెడ్డి, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



ఉత్తమ్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

మోతె : ప్రభుత్వం నూతన రేషన్ కార్డులు మంజూరు చేయనున్నట్లు ప్రకటించడం, రైతు రుణమాఫీ చేయడాన్ని హర్షిస్తూ మోతె మండలంలోని సిరికొండ గ్రామంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అదేవిధంగా సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జామ్లాతండాలో బొడ్రాయికి పూజలు



బొడ్రాయికి పూజలు చేస్తున్న గిరిజనులు

మఠంపల్లి : మండలంలోని జామ్లాతండాలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గిరిజన నాయకులు, రైతులు బొడ్రాయికి పూజలు చేశారు. పాడి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని దేవతలకు పూజలు చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు భానోతు భాస్కర్‌నాయక్, మాజీ సర్పంచ్ అనితానాయక్, శ్రీనునాయక్, నాగునాయక్, రామునాయక్, బాదానాయక్, సైదానాయక్, దూబ్లానాయక్, సక్రునాయక్ పాల్గొన్నారు.

ఊరూరా భోగి సంబరాలు



హుజూర్‌నగర్‌లో భోగి మంటలు చేస్తున్న ప్రజలు



నేరేడుచర్లలో భోగి వేడుకలో పాల్గొన్న పట్టణవాసులు

హుజూర్‌నగర్ : పట్టణంలో సోమవారం భోగి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు తమ ఇళ్ల ముందు రంగురంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలతో అలంకరించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం భోగి మంటలు వేశారు. మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నడిగూడెం : మండల వ్యాప్తంగా సోమవారం భోగి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంతో పాటు మండలంలోని కాగితరామచంద్రాపురం గ్రామంలో గల భక్తాంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆలయ పూజారి రాజశేఖర్‌శర్మ, మల్లికార్జున్, వెంకన్న, మాధవరెడ్డి, వెంకటరెడ్డి, గోవర్ధన్, సాయి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండలంలో సంక్రాంతి సందడి మొదలైంది. మండల కేంద్రంలోని శివాలయంలో వేకువజామున భక్తులు భోగి మంటలు వేశారు. కార్యక్రమంలో చైర్మన్ నలజాల రామారావు, గట్టి కృష్ణారెడ్డి, అంజన్‌రెడ్డి, ముత్యాలు, బాలకృష్ణ, రాము, హుస్సేన్, రాములు, మహిళలు పాల్గొన్నారు.

మోతె : మండల వ్యాప్తంగా సోమవారం భోగి పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు ఇళ్ల ముందు ముగ్గులు వేశారు. ముగ్గుల పోటీల్లో పాల్గొని బహుమతులు గెలుచుకున్నారు.



చిలుకూరులో గంగిరెద్దు విన్యాసం

చిలుకూరు : మండల వ్యాప్తంగా సోమవారం భోగి పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఉదయాన్నే వీధుల్లో భోగి మంటలు వేశారు. గ్రామాల్లో గంగిరెద్దుల విన్యాసాలతో సందడి నెలకొంది.

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో భోగి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజామున గ్రామస్తులు భోగి మంటలు వేశారు.

పాలకవీడు : మండల వ్యాప్తంగా భోగి సంబరాలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెల్లవారుజామున భోగి మంటలు వేశారు.

మఠంపల్లి : మండలంలో భోగి పండుగను సోమవారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. కృష్ణాతండా, భోజ్యాతండా, గుర్రంబోడుతండా, రామచంద్రాపురంతండాలో తెల్లవారుజామున గిరిజనులు భోగి మంటలు వేశారు. గంగిరెద్దులవాళ్లు గంగిరెద్దును ఆడిస్తూ సందడి చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బుజ్జిభీముడునాయక్ దంపతులు పసుపు కుంకుమలు, నూతన వస్త్రాలలను గంగిరెద్దుకు అందించి పూజలు చేశారు.



నడిగూడెం : భక్తాంజనేయస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

మేళ్లచెరువు : మండలవ్యాప్తంగా ప్రజలు భోగి పండుగను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వేకువజామునే యువత భోగి మంటలు వేసి నృత్యాలు చేశారు. ఇళ్ల ముందు మహిళలు రంగుతో ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పెట్టారు. గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల సంకీర్తనలు అలరించాయి. దేవాలయాల్లో పూజలు నిర్వహించారు.

నేరేడుచర్ల : మండలవ్యాప్తంగా సోమవారం భోగి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు ఇంటి ముందు అందమైన రంవల్లులు వేశారు. వీధుల్లో భోగి మంటలు వేసి సంబరాలు జరుపుకున్నారు.



పాలకవీడులో..



హుజూర్‌నగర్‌లో..



గరిడేపల్లి : శివాలయంలో భోగి మంట చుట్టూ నృత్యాలు చేస్తున్న ప్రజలు



మోతె : రావిపహాడ్‌లో ముగ్గు వేస్తున్న బాలిక



హుజూర్‌నగర్ : చింతలపాలెంలో ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు



హుజూర్‌నగర్‌రూరల్ : బూరుగడ్డలో..



మేళ్లచెరువులో..



మఠంపల్లి : గంగిరెద్దుకు పూజలు చేస్తున్న మాజీ సర్పంచ్ బుజ్జిభీముడునాయక్ దంపతులు

సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి

● జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామారావు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న నాయకులు, నిర్వాహకులు

కోదాడ : సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణ పరిధిలోని 34వ వార్డులో వార్డు కౌన్సిలర్ గంధం యాదగిరి ఆధ్వర్యంలో సోమవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు ఆయన బహుమతులు అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏర్నేని బాబు, మహబూబ్‌జానీ, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, చింతబాబు మాదిగ, ఏపూరి రాజు, కాంపాటి శ్రీను, గుండెపంగు రమేష్, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు సోదరభావాన్ని పెంపొందిస్తాయి

● మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు



ప్రథమ స్థానంలో నిలిచిన జట్టుకు బహుమతులు అందజేస్తున్న చందర్‌రావు

కోదాడ : క్రీడలు సోదరభావాన్ని పెంపొందిస్తాయని, క్రీడల్లో గెలుపోటములను క్రీడాకారులు సమానంగా తీసుకోవాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు కోరారు. కోదాడలో కత్రం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మూడు రోజులుగా జరుగుతున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు సోమవారం ముగిశాయి. ఈ సందర్భంగా స్థానిక కట్టకొమ్ముగూడెం రోడ్డులో జరిగిన ముగింపు సమావేశంలో ఆయన పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచిన కోదాడ మస్తాన్ 11 జట్టుకు రూ. 50,116 నగదు, ట్రోఫీని అందజేశారు. ద్వితీయ స్థానంలో సోమేష్ 11 జట్టు, తృతీయ స్థానంలో కిష్టాపురానికి చెందిన కత్రం జట్టు నిలిచాయి. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకుడు కత్రం శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు మహబూబ్‌జానీ, ఈదుల కృష్ణయ్య, ఎంఈఓ సలీం షరీఫ్, కత్రం కిరణ్‌కుమార్‌రెడ్డి, ముడియాల సత్యనారాయణరెడ్డి, బాబీ, ముత్తవరపు రామారావు, చింతా మాధవరెడ్డి, గుండెపంగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దర్గా వద్ద పార్కింగ్‌కు స్థలాల పరిశీలన



జాన్‌పహాడ్ దర్గా వద్ద వాహనాల పార్కింగ్ కోసం స్థలాన్ని పరిశీలిస్తున్న సీఐ చరమందరాజు

పాలకవీడు : మండలంలోని జాన్‌పహాడ్ దర్గా ఉర్సు ఉత్సవాలు ఈ నెల 23, 24, 25 తేదీల్లో జరగనున్నాయి. ఈ నేపథ్యంలో దర్గా వద్ద వాహనాల పార్కింగ్ కోసం స్థలాలను సీఐ చరమందరాజు సోమవారం వక్ఫ్ బోర్డు అధికారులు, స్థానిక పెద్దలతో కలిసి పరిశీలించారు. వాహనాల పార్కింగ్ కోసం ఆయా ప్రాంతాల్లోని భూముల రైతులతో మాట్లాడాలని అధికారులకు సూచించారు. నేరేడుచర్ల, మఠంపల్లి మీదుగా వచ్చే వాహనాల కోసం, శూన్యపమాడ్ మీదుగా వచ్చే వాహనాల కోసం పార్కింగ్ స్థలాలను గుర్తించి నేలను చదును చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లక్ష్మీనర్సయ్య, నాయకులు ఎస్‌వీ.సుబ్బారావు, మాజీ ఎంపీపీ భూక్యా గోపాల్, మాళోతు మోతీలాల్, వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

చింతలపాలెంలో క్రీడల పోటీలు ప్రారంభం



స్లో సైక్లింగ్ పోటీలను ప్రారంభిస్తున్న ఎస్ఐ అంతిరెడ్డి

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని చింతలపాలెంలో వివిధ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు. ఆదివారం వాలీబాల్, ట్రాక్టర్ ట్రిక్ రివర్స్, జూనియర్ బాలుర స్లో సైక్లింగ్, మహిళలకు ముగ్గుల పోటీలు, పురుషులకు స్లో బైక్ రేస్ పోటీలు, క్రికెట్ పోటీలను ఎస్ఐ అంతిరెడ్డి ప్రారంభించారు. ట్రాక్టర్ ట్రిక్ రివర్స్ పోటీల్లో పల్లె అంజి రెడ్డి మొదటి బహుమతి, షేక్ అల్లా బక్షు రెండో బహుమతి, కారంగుల శ్రీకాంత్ మూడో బహుమతి, నాల్గవ బహుమతిని పల్లె నరేందర్ రెడ్డి గెలుపొందారు. స్లో సైక్లింగ్ జూనియర్ బాయ్స్ పోటీల్లో మొదటి బహుమతి కె.కృష్ణారెడ్డి, రెండో బహుమతి బి.విక్రమ్, మూడో బహుమతి శ్రీనివాస్ గెలుచుకున్నారు. ముగ్గుల పోటీల్లో బహుమతులు వరుసగా కాకునూరి రూప, భీమిశెట్టి శ్రీజ, కట్టె ఇంద్రజ, రావుల భాగ్యలక్ష్మి, అంబడిపూడి మౌనిక గెలుచుకున్నారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. నిర్వాహకులు, దాతలు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు



నడిగూడెం : శ్రీరంగాపురంలో ముగ్గులు వేస్తున్న మహిళలు

నడిగూడెం : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండలంలోని శ్రీరంగాపురంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు ఆకట్టుకున్నాయి. ముగ్గుల పోటీల విజేతలకు నిర్వాహకులు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గోపాలదాసు గోవిందు, నాయకులు అల్లు ప్రసాదరావు, బంద ఉప్పలయ్య, లంజపల్లి వీరబాబు, నాగెల్లి రాజు, సత్యం, పిచ్చయ్య, శ్రీను, మంగయ్య పాల్గొన్నారు.

మహా గణపతి యూత్ ఆధ్వర్యంలో..



విజేతలకు బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

చిలుకూరు : సంక్రాంతి పండుగ సందర్భంగా పాత చిలుకూరులో సోమవారం మహా గణపతి యూత్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. నిర్వాహకులు చిలువేరు వెంకటేశ్వర్లు, కడియాల వెంకటేశ్వర్లు, సిరాపురపు శ్రీనివాస్‌రావు, గుంజ వెంకటేశ్వర్లు, రామయ్య, వీరబాబు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..



బహుమతులు అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

హుజూర్‌నగర్‌రూరల్ : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని హుజూర్‌నగర్ మండలంలోని శ్రీనివాసపురంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ ఇన్‌చార్జ్ పారుపల్లి చంద్రశేఖర్, పీఏసీఎస్ చైర్మన్ కట్టా గోపాలరావు, రాజు, అప్పారావు, వేణు, కొండల్‌రావు, గోవింద్, మహిళలు పాల్గొన్నారు.

వైభవంగా గోదారంగనాయకస్వామి కల్యాణం



హుజూర్‌నగర్‌రూరల్ : బూరుగడ్డలో గోదారంగనాయకస్వామి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



మేళ్లచెరువు: రామాలయంలో స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

హుజూర్‌నగర్ : పట్టణంలోని శ్రీవేణుగోపాల సీతారామచంద్రస్వామి ఆలయంలో సోమవారం శ్రీగోదా రంగనాయకస్వామి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. దంపతులు పీటలపై కూర్చొని శ్రీస్వామి అమ్మవార్ల కల్యాణం జరిపించారు. ఈ సందర్భంగా విష్ణు సహస్ర నామార్చన, గోదాష్టోత్తరం, రామానుజాష్టోత్తరం, తిరుప్పావై సేవాకాలం, మంగళాశాసనం, పల్లకీ సేవ నిర్వహించారు. తదుపరి నీరాజన మంత్రపుష్పములు, భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం గావించారు. ఈట గుజ్జుల కొండారెడ్డి, స్థానాచార్యులు జగన్నాథాచార్యులు, పూజారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

బూరుగడ్డలో..

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి ఆలయంలో శ్రీగోదా రంగనాయకస్వామి కల్యాణాన్ని వేదపండితులు సోమవారం వైభవంగా నిర్వహించారు. కల్యాణ మహోత్సవంలో భాగంగా ప్రాతఃకాలార్చన, సుప్రభాతసేవ, నిత్యఅగ్నిహోత్రి, పంచామృతాలతో అభిషేకం, అష్టోత్తర సహస్ర నామార్చనలు గావించారు. అనంతరం స్వామి అమ్మవార్లను నూతన పట్టు వస్త్రాలతో వధువరులుగా అలంకరించి ఎదుర్కోళ్ల మహోత్సవాన్ని రసరమ్యంగా రక్తికట్టించారు. తదనంతరం విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనము, రక్షాబంధనం, రుత్విగ్వరణం, మధుపర్కపూజ, మాంగల్యధారణను శాస్త్రోక్తంగా నిర్వహించారు. నీరాజన మంత్ర పుష్పాలతో మహానివేదన గావించి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్, ఆలయ చైర్మన్ యరగాని గురవయ్యగౌడ్, ఈట లక్ష్మణరావు, మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్, ఈదుపుగంటి సుబ్బారావు, సీఐ చరమందరాజు, ఎస్ఐ ముత్తయ్య, ఆలయ ధర్మకర్తలు, అర్చకులు హరీష్‌కుమార్‌చార్యులు, మధుసూదనాచార్యులు, ప్రసన్నకుమార్‌చార్యులు, శివరామ్‌శర్మ, గ్రామపెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

తొగర్రాయిలో..

కోదాడరూరల్ : మండలంలోని తొగర్రాయిలో గల రుక్మిణి సత్యభామ గోదాదేవి సమేత శ్రీసంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో భోగి పర్వదినం సందర్భంగా గోదా రంగనాథుల కల్యాణ మహోత్సవాన్ని సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా పూజలతో పాటు స్వామివారి తలంబ్రాల సమర్పణను కనుల పండువగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అమరనాయిని వెంటేశ్వరరావు సంధ్య దంపతులు, అర్చకులు లక్ష్మణాచార్యులు, ధర్మకర్తలు యాదా శ్రీనివాసరావు, నందుల లక్ష్మీనరసింహశాస్త్రి, గుండపనేని నరసింహారావు, వేణుగోపాలరావు, సింగరయ్య, ఉపేందర్, ఏడుకొండలు, మల్యాద్రి, వీరబాబు, వెంకన్న తదితరులు ఉన్నారు.



కోదాడరూరల్ : తొగర్రాయిలో స్వామివారి కల్యాణ వేడుకలో హారతి ఇస్తున్న మహిళలు



గరిడేపల్లి : తాళిబొట్టు చూపుతున్న పూజారి

గరిడేపల్లిలో..

గరిడేపల్లి : మండల కేంద్రంలోని రామాలయంలో సోమవారం గోదాదేవి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామివారిని గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పెండెం శ్రీనివాస్‌గౌడ్, పూజారులు పరాంకుశం బదరి శ్రీనివాసచార్యులు, సుదర్శనం శ్రీనివాసచార్యులు, రాజన్‌చార్యులు, బండా నర్సిరెడ్డి, గుంటూరు రాము, ఓరుగంటి శ్రీనివాస్ భక్తులు పాల్గొన్నారు.

నడిగూడెంలో..

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీకోదండరామస్వామి ఆలయంలో ధనుర్మాసాన్ని పురస్కరించుకొని సోమవారం గోదా రంగనాయకస్వామి కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పూజారి వరదాచార్యులు, ఆలయ కమిటీ చైర్మన్ భవురిశెట్టి వెంకటరత్నం, వందనపు సూర్యప్రకాశరావు, మహేష్, మోహన్‌రావు, కేవీఎస్ఎన్.గుప్త, దివ్వెల శ్రీనివాసరావు, గజ్జి అప్పారావు, భోనగిరి ఉపేందర్, ఎస్ఎన్.మూర్తి పాల్గొన్నారు.

మేళ్లచెరువులో..

మేళ్లచెరువు : మండల కేంద్రంలోని రామాలయం, రేవూరు గ్రామంలోని రుక్మిణీ సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో గోదా రంగనాయకస్వామి కల్యాణాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. అనంతరం దేవతామూర్తుల ఉత్సవ విగ్రహాల గ్రామోత్సవం నిర్వహించారు. కొంకపాక రాధాకృష్ణమూర్తి, భానుకిరణ్‌శర్మ, రంగబట్టరాచార్యులు, వేదాంతం వరప్రసాద్, శంభిరెడ్డి భక్తులు పాల్గొన్నారు.

నేరేడుచర్లలో..

నేరేడుచర్ల : పట్టణంలోని కోదండ రామాలయంలో సోమవారం శ్రీగోదా రంగనాయకుల కల్యాణ మహోత్సవాన్ని వేద పండితులు కనుల పండువగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కల్యాణాన్ని తిలకించి అన్న ప్రసాదాలు స్వీకరించారు.



నడిగూడెంలో..



హుజూర్‌నగర్‌రూరల్ : బూరుగడ్డలో అన్నదానం ప్రారంభిస్తున్న నాయకులు



నేరేడుచర్లలో..



హుజూర్‌నగర్‌లో..



మేళ్లచెరువు : కలశాల ఊరేగింపు నిర్వహిస్తున్న మహిళలు